ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కాకినాడ
జిల్లా వార్తలు
సోమవారం 6 జనవరి 2025 5





కాకినాడలో ఆదివారం ముగ్గులు పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలతో అతిథులు ఎమ్మెల్సీ పద్మశ్రీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కమిషనర్ భావన తదితరులు

కాకినాడ జిల్లా



కోనసీమ జిల్లా



తూర్పుగోదావరి జిల్లా



ముగ్గుల పండగ

'ఏబీఎన్- ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీలు

సంక్రాంతి పండుగ ముందే వచ్చే సింది.. ముగ్గులతో కళ తెచ్చేసింది.. సంక్రాంతి పండుగ ముందు రావడం ఏమిటా అని ఆశ్చర్యపోతున్నారా.. అదే మరి 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ప్రత్యేకత.. తెలుగింట సంప్ర దాయంలో భాగంగా ప్రతి ఏడాది 'ఏబీ ఎన్-ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీ లను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా సంక్రాం తి పండుగను తలపిం చేలా ఏర్పాట్లు చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం షిర్డిసాయి విద్యానికే తన్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోన సీమ జిల్లాలోని జీఎంసీ బాలయోగి స్టేడియం లో శనివారం ముగ్గుల పోటీ లు నిర్వహిం చారు.కాకినాడ జిల్లాలో మెక్‌లారిన్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివా రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. ఉత్సా హంగా ముగ్గులు వేశారు.ఆయా ప్రాంగ ణాలు భువిపై చుక్కలు దిగివచ్చా యా అన్నట్టు మెరిశాయి..మహిళలు ఒకరికొకరు పోటాపోటీగా ముగ్గులు వేశారు. బహుమ తులకు ముగ్గులను ఎంపిక చేయడం న్యాయనిర్ణేతలకు సవాల్‌గా మారింది. మూడు జిల్లాల్లోనూ మూడేసి చొప్పున బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి విజేతకు రూ.6 వేలు ..ద్వితీయ బహుమతి విజేతకు రూ.4 వేలు..తృతీయ బహుమతి విజేతకు రూ.3 వేలు అంద జేశారు. ఇవి కాక పెద్ద ఎత్తున కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలకు హాజరైన ప్రతి ఒక్కరికి బహు మతి ఇచ్చి పంపారు.. పోటీలకు హాజరైన పలువురు మహిళలు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీల కోసం ఏడాదంతా ఎదురుచూస్తూనే ఉంటామని చెప్పడం గమనార్హం. కొం దరైతే తెలుగు సంప్రదాయాన్ని గుర్తు చేస్తున్న 'ఆంధ్ర జ్యోతి'కి ధన్యవాదాలు తెలిపారు. ఎందుకంటే నాడు పట్టణ మైనా..పల్లె అయినా ధనుర్మాసం ఆరంభం నుంచి ముగిసే వరకూ ముగ్గులతో వీధు లన్నీ కళకళలాడేవి.. రోగాలను దూరం చేసేవి..నేడు రోగాలు పెరి గాయి..ముగ్గులు తగ్గాయి. కాలంతో పాటు జీవన విధానం లోనూ మార్పులు వచ్చాయి.. ఒకనాడు టీవీ.. నేడు సెల్‌ఫోన్లకు అతుక్కుపోతు న్నారు..ఈ విధానం మారాలి.. మళ్లీ ఆ పాత సంప్రదాయాన్ని తట్టి లేపడానికే 'ఆంధ్రజ్యోతి' ప్రతి ఏడాది ముగ్గుల పోటీ లు నిర్వహిస్తోంది.

చుక్కల ముగ్గు.. లెక్క తేల్చగలరా?

చుక్కలు రంగులద్దుకున్నాయి.. పువ్వు లుగా మారాయి.. అక్షరాలయ్యాయి.. ఒక రూపాన్ని సంతరించుకున్నాయి.. అందాన్ని ఆనందాన్ని పంచాయి.. అదె లాగంటే.. అదే మరి ముగ్గు ప్రత్యేకత.. 21 చుక్కలు అటూ ఇటూ.. 21 అడ్డం.. 21 నిలువు అనమాట.. చూసే వారికి ఏం అర్థం కాదు.. ఒక అరగంట ఆగి చూశామా.. ఆ చుక్కలన్నీ రకరకాల రూపాలను సంత రించుకుంటాయి. చుక్కలు ఎక్కడున్నాయో కనిపెట్టడం కష్టమే.. ఇదీ ముగ్గు ప్రత్యేకత.. నేటి కంప్యూటర్‌తరం కూడా విడదీసి చెప్ప లేని లెక్క ఇది.. ఒక్క మహిళలకు మాత్రమే అర్థమయ్యే లెక్క.. తెలుగింట సంప్రదాయం ముగ్గు..



ముగ్గు వేస్తున్న తూర్పు కలెక్టర్ ప్రశాంతి



చుక్క..చుక్క కలిపి

ఈ చుక్కలెన్నో చెప్పగలరా.. ఎక్కడున్నాయో విప్పగలరా.. చెప్పడం కష్టమే కదా.. కాకినాడకు చెందిన పోతుల సునీత ఇలా చుక్కలు ముగ్గు వేసి.. మొదటి బహుమతి సాధించారు.



రంగు రంగులతో..

ముగ్గు చూస్తుంటే చూస్తూనే ఉండి పోవాలనిపిస్తుంది కదూ.. అదే మరి ముగ్గు ప్రత్యేకత. రావులపాలెంనకు చెందిన వి.సావిత్రి అమలాపురంలో నిర్వహించిన పోటీల్లో మొదటి బహుమతి సాధించారు.



పండుగొచ్చింది!

ముగ్గు చూస్తుంటే సంక్రాంతి పండుగ వచ్చేసినట్టుంది కదూ.. అదే ఈ ముగ్గు ప్రత్యేకత.. రావులపాలెం నకు చెందిన గిరి అమ్మాజీ రాజమండ్రిలో నిర్వహించిన పోటీల్లో ముగ్గు వేసి ప్రథమ బహుమతి సాధించారు.

రెపరెపలాడిన యూటీఎఫ్ జెండా

- కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు 7
- తొలిరోజు విచ్చేసిన 20వేలమంది ఉపాధ్యాయులు



కాకినాడ పీఆర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని, యూటీఎఫ్, ఎస్టీఎఫ్ఐ జెండాలను ఆవిష్కరణ చేస్తున్న సీనియర్ నాయకులు కె.సత్తిరాజు, బీవీ రాఘవులు, జి.చిట్టిబాబు తదితరులు

కాకినాడ-సామర్లకోట మధ్య దారి మళ్లింపు

- రోడ్డు మరమ్మతుల నేపథ్యంలో డైవర్షన్
- నేటి నుంచి 11వ తేదీవరకు అమలు

కాకినాడ క్రైం, జనవరి 5(ఆంధ్ర జ్యోతి): కాకినాడ జిల్లాలో రోడ్ల మరమ్మ త్తుల్లో ట్రాఫిక్ మళ్లింపు చేశారు. ఆర్‌అం డ్ బీశాఖ ఆధ్వర్యంలో కాకినాడ-సామర్ల కోట కెనాల్ రోడ్డు మరమ్మతులు చేపట్టను న్నారు. దీంతో ఈనెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆరురోజులపాటు ట్రాఫిక్ మళ్లిం చనున్నామని, ప్రజలు సహకరించాలని ఆర్ అండ్‌బీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఒక ప్రకటన లో కోరారు. కాకినాడ నుంచి సామర్లకోట కె నాల్ రోడ్డులో ప్రయాణించే వాహనాలు ఈ ఐదురోజులపాటు భానుగుడి జంక్షన్, సర్పవ రం, అచ్చంపేట, ఉండూరు మీదుగా సామర్ల కోటకు చేరుకోవాలి. సామర్లకోట నుంచి కాకి నాడ వచ్చే వాహనదారులు ఉండూరు, అ చ్చంపేట జంక్షన్, సర్పవరం జంక్షన్ మీదుగా కాకినాడకు చేరుకోవాలి. ఈ ట్రాఫిక్ డైవర్షన్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని ఎగ్జిక్యూటీవ్ ఇం జనీర్ తెలిపారు. వాహనదారులు గమనించి ఈ మార్పులకనుగుణంగా రాకపోకలు సాగిం చాలని కోరారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణాలో 137మంది బైండోవర్

కాకినాడక్రైం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పేదలకు పంపిణీ చేసే రేషన్(పీడీఎస్) బియ్యాన్ని కొంతమంది అక్రమ రవాణా సాగించి అధిక ధరకు విక్రయించే క్రమం లో పోలీస్, సివిల్ సప్లైస్ అధికారుల చేతి కి జిల్లావ్యాప్తంగా చిక్కిన మొత్తం 137 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్‌ఈ వర్గా లు ఆదివారం రాత్రి తెలిపాయి. కాకినాడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో కాకినాడ వన్‌టౌన్ పరిధిలో ఒకరు, త్రీటౌన్ పరిధి లో ఇద్దరు, పోర్టు పీఎస్ పరిధిలో 8మం ది, సర్పవరం పీఎస్ పరిధిలో ఆరుగురు, తిమ్మాపురం పీఎస్ పరిధిలో 13మంది, ఇంద్రపాలెం పీఎస్ పరిధిలో ఒకరు, పెద పూడి పీఎస్ పరిధిలో ముగ్గురు, కరప పీ ఎస్ పరిధిలో ఇద్దరు, కోరింగ పీఎస్ పరి ధిలో ఒకరు, గొల్లపాలెం పీఎస్ పరిధిలో ఒకరు, పిఠాపురం టౌన్ పీఎస్ పరిధిలో 8మంది, పిఠాపురం రూరల్ పీఎస్ పరి ధిలో 28 మంది, గొల్లప్రోలు పీఎస్ పరి ధిలో 9మందిని బైండోవర్ చేశారు. పెద్దా పురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పె ద్దాపురం పీఎస్ పరిధిలో 13మంది, సామ ర్లకోట పీఎస్ పరిధిలో 18మంది, గండేప ల్లి పీఎస్ పరిధిలో ఇద్దరు, జగ్గంపేట పీ ఎస్ పరిధిలో 10మంది, ప్రత్తిపాడు పీఎస్ పరిధిలో ఐదుగురు, ఏలేశ్వరం పీఎస్ పరి ధిలో ఇద్దరు, కోటనందూరు పీఎస్ పరి ధిలో ఒకరు, తొండంగి పీఎస్ పరిధిలో ముగ్గురిని మొత్తంగా 137మందిని బైండో వర్ చేసినట్లు ఎస్‌బీ వర్గాలు తెలిపాయి.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

కలెక్టరేట్(కాకినాడ), జనవరి 5(ఆంధ్ర జ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారం నిమి త్తం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమ వారం ఉదయం 10 గంటల నుంచి మ ధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుం దని కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా అధికారులు అంద రూ విధిగా హాజరు కావాలన్నారు.

రెండు పంటలకు పుష్కలంగా సాగునీరు

- పిఠాపురంలో చంద్రబాబు చిత్రపటానికి వర్మ పాలాభిషేకం
- సీఎంకు పంపేందుకు ధాన్యం కుచ్చులను అందజేసిన రైతులు
- ఘనంగా పురుషోత్తపట్టణం ఎత్తిపోతల పథకం శంకుస్థాపన అష్టమ వార్షికోత్సవం

పిఠాపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సాగు నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న రైతులకు పురుషోత్తపట్టణం ఎత్తిపోతల పథకం ద్వారా రెండు పంటలకు పుష్కలంగా నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డికి దక్కుతుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం పట్టణ శివారులో 2017, జనవరి 5న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు రూ.1750కోట్ల వ్యయంతో పురు షోత్తపట్టణం ఎత్తిపోతల పథకానికి మాజీ ఎమ్మెల్యే వర్మ చొరవతో శంకుస్థాపన చేశారు. రికార్డు సమయంలో దీన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించారు. దీనికి గుర్తింపుగా పాదగయ సమీపంలో నిర్మించ తలపెట్టిన పైలాన్ స్థలం వద్ద ఆదివారం సాయంత్రం పథ కం శంకుస్థాపన అష్టమ వార్షికోత్సవాన్ని వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పురుషోత్తపట్టణం ఎత్తిపోతల పథకం ద్వారా తరలివచ్చిన గోదా వరి జలాలతో పండిన వరి పంట నుంచి ధా న్యం కుచ్చులు, ధాన్యాన్ని రైతులు తీసుకువచ్చి సీఎం చంద్రబాబుకు పంపాలని కోరుతూ మా జీ ఎమ్మెల్యే వర్మకు అందజేశారు. పథకం కోసం కృషిచేసిన వర్మను రైతులు సత్కరించారు. రైతు లతో చంద్రబాబు చిత్రపటానికి వర్మ, టీడీపీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు.



పిఠాపురంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ, రైతులు

అపరభగీరథుడు చంద్రబాబు

పిఠాపురం నియోజకవర్గ రైతులు పడుతున్న కష్టాలపై తాను చేసిన లక్ష సంతకాల ఉద్యమం, పాదయాత్రలు, అలుపెరగని పోరాటాలతో 2014లో అధి కారంలోకి రాగానే చంద్రబాబు వాటిని నెరవేర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రని గుర్తు చేశారు. పిఠాపురంతోపాటు జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు పుష్కలంగా సాగునీరు అందించే పురుషోత్త పట్టణ ఎత్తిపోతల పథకానికి ఇక్కడే శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది నెలల వ్యవధిలో పూర్తి చేసి రైతులకు గోదావరి జలాలును అందుబాటులోకి తీసుకువచ్చి రైతుల కష్టాలను తీర్చి అపర భగీరథు డిగా నిలిచారని వర్మ తెలిపారు. ఏలేరు మొదటి విడత ఆధునికీకరణకు రూ.140కోట్లు మంజూరు చేయగా 70శాతం పైగా పనులు తమ హయాంలో పూర్తి చేయగా వైసీపీ ప్రభు త్వం నిలిపివేసిందని చెప్పారు. రూ.145కోట్లతో చేపట్టిన రెండో విడత పనులను రద్దు చేశారని తెలిపారు. పురుషోత్తపట్టణాన్ని నిరుపయోగం గా మార్చారని చెప్పారు. తన సీటు త్యాగం చేసి న సమయంలో చంద్రబాబును పురుషోత్తపట్ట ణాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని, ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ తక్షణం చేపట్టా లని కోరానని వర్మ తెలిపారు. ఇచ్చిన మాటకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలో కి రాగానే చంద్రబాబు పురుషోత్తపట్టణాన్ని తి రిగి వినియోగంలోకి తెచ్చి సాగునీటిని అందిం చారని తెలిపారు. ఏలేరు, సుద్దగడ్డ ఆధునీక రణ పనులకు త్వరలోనే టెండర్లు పిలవనున్నా రని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకు లు, నీటి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్యశాస్త్రంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- ఆర్‌ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి



సదస్సులో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి

జీజీహెచ్(కాకినాడ),జన వరి5(ఆంధ్రజ్యోతి): వైద్యశా స్త్రంలో సాంకేతికతను జోడిం చి మెరుగైన, నాణ్యమైన వైద్య చికిత్సను అందజేయాలని రం గరాయ వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శశి అన్నా రు. జీజీహెచ్ ఆర్థోవిభాగంలో ఏసీటాబులుం ఫ్రాక్చర్ ఫిక్సే యేషన్ ఒకరోజు వర్క్‌షాపును ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మనాభన్ శ్రీనివాసన్, డాక్టర్ శశి, ఆర్థోపెడిక్ హెచ్‌వోడీ డాక్టర్ ఎంపీఆర్ విఠల్ జ్యోతిప్రజ్వ లన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా క్టర్ శశి మాట్లాడుతూ నడిచేందుకు అవకాశం లేని క్షతగాత్రులకు ఎటువంటి ఊతం లేకుండా తమకాళ్లపై తాము నిలబడేలా చేయాలనే సం కల్పంతో డాక్టర్ విఠల్ చేపట్టిన అనేక అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతమై ఎందరో క్షతగా త్రుల జీవితాల్లో ఆత్మస్థైర్యం నింపారన్నారు. సహజసిద్ధంగా నిర్మితమైన ఎముకల అమరి కల్లో ఏర్పడిన లోపాలను ఆర్టిఫిషియల్ సర్జిక ల్స్‌తో సరిదిద్దేందుకుగాను ఈ వర్క్‌షాపు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ విఠల్ మాట్లా డుతూ కీలక విభాగమైన ఎసిటాబుల్ శస్త్రచి కిత్సా విధానం ద్వారా విరిగిన ఎముక తిరిగి చలనం తేవడానికి ప్రధానపాత్ర పోషిస్తుంద న్నారు. ఈ ఆధునిక శస్త్రచికిత్స ద్వారా లభిం చిన పురోగతి, ఆధునిక పద్ధతులు సాంకేంతిక అంశాలపై పలువురు ఆర్థో వైద్యనిపుణులు వివ రించారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపు ణులు డాక్టర్ వై నాగేశ్వరరావ్, డాక్టర్ ఎస్.జగ న్మోహన్‌రావ్, డాక్టర్ టీఎస్ఎస్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ముఖర్జి, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ కె.వెంకటరమణ, డాక్టర్ ఎంజే నాయుడు, డాక్టర్ ఆదిత్యకృష్ణ, డాక్టర్ అశోకరాజా, ఆర్థో పీజీలు, థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాచోరే డ్యాన్స్ పోటీలు



సంప్రదాయ నృత్యం చేస్తున్న యువతులు

కాకినాడసిటీ, జనవ రి 5(ఆంధ్రజ్యోతి): క్లా సికల్, వెస్ట్రన్ డ్యాన్స్‌ల తో చిన్నారులు, యువ తీ యువకులు నాచోరే డ్యాన్స్ పోటీలతో అల రించారు. కాకినాడ సూ ర్యకళామందిరంలో ఏ ర్పాటు చేసిన ఎంఎస్ ఎన్ నాచోరే డ్యాన్స్ పోటీ లు ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. కాకి నాడ అశోక్‌నగర్ ఎంఎస్ఎన్ విద్యాసంస్థల ఆ ధ్వర్యంలో 20ఏళ్లుగా నిర్వహిస్తున్న ఈ పో టీలను ఈఏడాది అట్టహాసంగా నిర్వహించా రు. క్లాసికల్, వెస్ట్రన్ విభాగాల్లో సబ్ జూని యర్స్, జూనియర్స్ సీనియర్స్ కేటగిరీలో డ్యాన్స్ పోటీలు జరిగాయి. పోటీల్లో పాల్గొన్న వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తమ వేషధారణ, డ్యాన్స్‌లతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు ప్రారంభించగా అతిథులుగా వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు సురేష్, సుజ్ఞాన్, ప్రకాష్, ఇదయతుల్లా విచ్చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సంస్థ డైరెక్టర్ మతు కుమిల్లి శ్రీవిజయ్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

రెపరెపలాడిన యూటీఎఫ్ జెండా



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, ఆర్‌జేడీ నాగమణి

- కాకినాడలో ఘనంగా ప్రారంభమైన యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు
- తొలిరోజు 20వేల మంది ఉపాధ్యాయులు హాజరు
- వైసీపీ హయాంలో పాఠశాలలు నాశనం
- ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు ప్రాణాలైన అర్పిస్తాం : సభలో వక్తలు

కాకినాడలో యూటీఎఫ్ ఎర్ర జెండా రెపరెపలాడింది. పీఆర్ డిగ్రీ కళాశాలలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యూటీఎఫ్ వర్ధిల్లాలి.. విప్లవం వర్ధిల్లాలి అంటూ యూటీఎఫ్ శ్రేణులు చేసిన నినాదాలు మిన్నంటాయి. ప్రాణాలైనా అర్పిస్తాం - ప్రభుత్వ బడులను కాపాడుకుంటామని నినాదాలు చేశారు.

కలెక్టరేట్ (కాకినాడ), జనవరి 5(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలతో విద్యావ్యవస్థ ధ్వంసమైందని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు ధ్వంసమయ్యాయని, అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి ఎన్నో ఉద్యమాలు చేశామని యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలో వక్తలు పేర్కొన్నారు. కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం యూటీఎఫ్ 17వ స్వర్ణోత్సవ విద్యా వైజ్ఞానిక మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సభకు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను కాపాడుకునేందుకు ఎన్ని ఉద్యమాలైనా చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం 117 జీవో ద్వారా పాఠశాల విద్యకు ఉరిశిక్ష విధించిందన్నారు. 3,4,5 తరగతుల విద్యార్థులను హైస్కూళ్లలో కలిపి విద్యా వ్యవస్థను నాశనం చేసిందని విమర్శించారు. వైసీపీ నిర్ణయాల వల్ల రాష్ట్రంలో విద్యారంగం సర్వ నాశనమైందని, సీపీఎస్ రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చి ఉపాధ్యాయులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. నేటి పాలకుల ఉదాసీన వైఖరి వల్ల రాజ్యాంగ లక్షణాలు మరుగునపడ్డాయని, వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత యూటీఎఫ్ ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ విద్యారంగ విద్య నానాటికీ కుంటుపడుతుందన్నారు. ఇప్పటికే దేశంలో సగంవరకు విద్యారంగం ప్రైవేటీకరణ జరిగిందని దీని వల్ల పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 75ఏళ్ల రిపబ్లిక్ డే ఉత్సవాలు జరుపుకుంటున్న మనం ప్రభుత్వ రంగంలో ఉన్న బడులను సంరక్షించుకోవాలన్నారు. దేశంలో వెయ్యి విశ్వవిద్యాలయాలు ఉంటే దానిలో సగం వరకు ప్రైవేటు రంగంలోనే ఉన్నాయన్నారు. 1984లో జాతీయస్థాయిలో ప్రవేశపెట్టిన విద్యాపాలసీ వల్లే విద్యలో ప్రైవేటీకరణకు బీజం పడిందని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ప్రైవేటీకరణను ప్రోత్సహించాయని ఆయన పేర్కొన్నారు.



ఉద్యమ గీతాలాపన చేస్తున్న యూటీఎఫ్ బృందం

పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి

ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదన్నారు. ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తును నిర్దేశిస్తారని, రాష్ట్రంలో ప్రభుత్వ రంగ పాఠశాలలను పరిరక్షించుకోవాలన్నారు. గత ప్రభుత్వం తీరుతో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయన్నారు. ఉభయ గోదావరిజిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ యూటీఎఫ్ ఏర్పాటై యాభైఏళ్లు పూర్తి కావడంతో సర్ణోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. పోరాటాల ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించిందన్నారు. జాతీయ విద్యా విధానం 2020ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఇది విద్యారంగంలో మతతత్వాన్ని పెంచేదిగా ఉందన్నారు. అఖిలభారత ఉపాధ్యాయ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సీఎన్ భారతి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. గత ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ట్యాబ్‌లు, బైజూస్ వంటి విద్యావిధానాలు ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని దీంతో రాష్ట్రంలో లక్షన్నరమంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారన్నారు. విద్యావ్యవస్థను నాశనం చేసే అన్ని నిర్ణయాలు వైసీపీ ప్రభుత్వం తీసుకుందని విమర్శించారు. సుమారు రూ.31వేలకోట్ల బకాయిలు ఉపాధ్యాయులకు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూటీఎఫ్ యాభైఏళ్ల ఉద్యమాలతో ప్రభుత్వ బడులను కాపాడుకుందన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల విద్యావ్యవస్థ కోలుకోని దెబ్బతగిలిందన్నారు. ఎన్నో ఉద్యమాలు చేసి విద్యారంగాన్ని కాపాడుకున్నామన్నారు. తొలుత జాతీయ జెండాను, తర్వాత యూటీఎఫ్ జెండాను, ఎస్టీఎఫ్ఐ జెండాలను సీనియర్ నాయకులు కె.సత్తిరాజు, బీవీ రాఘవులు, జి.చిట్టిబాబులు ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు రాసిన నాలుగు పుస్తకాలను సభలో ఆవిష్కరించారు. యూటీఎఫ్ అమరజీవుల స్థూపాన్ని అఖిలభారత ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి సీఎన్ భారతి ఆవిష్కరించారు. తదనంతరం 16 మహా సభల జాతాల జెండాలను ఆవిష్కరించారు.

కిక్కిరిసిన పీఆర్ ప్రాంగణం

ఈ మహాసభలకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి యూటీఎఫ్ ఉపాధ్యాయులు 20వేల మంది హాజరయ్యారు. దీంతో పీఆర్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసింది. ఎమ్మెల్సీ కత్తి పద్మశ్రీ, తెలంగాణ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమాదేవి, కాకినాడ ఆర్జేడీ నాగమణి, మాజీ అధ్యక్షుడు జోజయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, చక్రవర్తి, ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్, కుసుమకుమారి, కుమార్‌రాజా, హనుమంతురావు, నాగమ ల్లేశ్వరరావు, అన్నారాం, మనోహర్, జ్యోతి బసుచఅరుణకుమారి ఉన్నారు.

అప్పుడు రజతోత్సవాలు.. ఇప్పుడు స్వర్ణోత్సవ సంబరాలు

యూటీఎఫ్ 25ఏళ్ల రజతోత్సవాలు, 50 ఏళ్ల స్వర్ణోత్సవ మహాసభలకు కాకినాడలోని పీఆర్ కళాశాల వేదికగా నిలిచింది. 25ఏళ్ల క్రితం ఇదే పీఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో యూటీఎఫ్ రజతోత్సవాల సభలు ఘనంగా జరిగాయి. మళ్లీ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణత్సవాలు సభలు ఇక్కడే జరగడం విశేషం.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కాకినాడ పీఆర్ డిగ్రీ కళాశాలలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల్లో భాగంగా రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. రౌతులపూడి మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయునులు వివిధ గీతాలకు నృత్యాలు చేశారు.

పసందైన వంటకాలతో విందు

యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలకు రెండు రాష్ట్రాల నుంచి 20వేల మంది ఉపాధ్యాయులు విచ్చేయగా అందరికీ నోరూరించి పసందైన వంటకాలతో విందు అందించారు. ఎమ్మెల్సీలు గోపిమూర్తి, లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు భోజనాలు వడ్డించారు.

పూల ప్రేమికులకు ఆహ్వానం

» నేటి నుంచి యానాంలో ఫలపుష్ప ప్రదర్శన, ప్రజా ఉత్సవాలు » ప్రత్యేక ఆకర్షణగా 'పుష్ప 2' ఎడ్లబండి, ఎర్రచందనం

యానాం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలో పూల ప్రేమికులను ఆహ్లాద పరిచేందుకు యానాం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 23వ ఫలపుష్ప ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో గత 22 ఏళ్లగా ఈ ఉత్సవాలను జనవరి 6 నుంచి 8 వరకూ ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అధ్యక్షతన జరగనున్న ఈ ప్రదర్శనకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి, స్పీకర్ సేల్వం, మత్స్యశాఖ మంత్రి లక్ష్మీనారాయణ, వ్యవసాయశాఖమంత్రి జైకుమార్, వివిధ శాఖాధికారులు హాజరుకానున్నారు.



సర్వాంగ సుందరంగా ముఖద్వారం



వివిధ రకాల జాతుల ఫలపుష్పాలు



పుష్ప2 సినిమాలో ఉపయోగించిన ఎడ్లబండి, ఎర్రచందనం



వివిధ రకాల జాతుల పుష్పాలతో...

ముఖ్యంగా ఈ ఫల పుష్పప్రదర్శన యానాం, పరిసరప్రాంత ప్రజలకు మంచి ఆహ్లాదకర వాతావరణాన్ని చేకూరుస్తుంది. వీటిలో తూర్పు గోదావరి జిల్లాలోని కడియం, రాజమండ్రి, బెంగుళూరు, తదితర ప్రాంతాల నుండే కాకుండా యానాం వ్యవసాయశాఖ, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పెంచుతున్న వివిధ రకాల జాతుల ఫలపుష్పాలను ప్రదర్శనకు ఉంచుతారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు స్థానిక వ్యవసాయ శాఖ డీడీ శివసుబ్రహ్మణ్యాన్ పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే వివిధ నర్సరీల నుంచి అనేక రకాల పూల మొక్కలు యానాం చేరుకున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభంకానుంది. 3 రోజుల పాటు జరిగే ప్రదర్శనలో ప్రజలనందరిని ఆకర్షించే విధంగా వివిధ రకాల స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ రాజశేఖరన్ ఆధ్వర్యంలో సీఐ షణ్ముగం గట్టి బందోబస్తు సిద్ధం చేశారు. ఈ సంవత్సరం పుష్ప-2 చిత్రంలో హీరో అల్లు అర్జున్ ఉపయోగించిన ఎడ్లబండి, ఎర్రచందనం ప్రత్యేక అర్షణగా ఈ ప్రదర్శనలో నిలవనున్నాయి. ఇప్పటికే డైరెక్టర్ సుకుమార్‌తో మాట్లాడిన ఢిల్లీ ప్రతినిధి మల్లాడి వాటిని ఇక్కడకు తీసుకు రావడం జరిగింది. యానాం చేరుకున్న వ్యవసాయశాఖ మంత్రి జైకుమార్‌కు ఢిల్లీ ప్రతినిధి మల్లాడి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రితో కలిసి ఫలపుష్ప ప్రదర్శన కోసం జరుగుతున్న ఏర్పాట్ల పరిశీలించారు. కార్యక్రమంలో యానాం పరిపాలనాధికారి మునిస్వామి, డిప్యూటీ డైరెక్టర్ జె.శివశుబ్రమణియన్, ఎస్పీ రాజశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆవుల అందాల పోటీలు





గిరి ఆవుల అందాల పోటీల్లో ప్రథమస్థానం పొందిన ఆవు, ఒంగోలు ఆవుల అందాల పోటీల్లో ప్రథమస్థానం పొందిన ఆవు



ఒంగోలు ఆవుల పాల పోటీల్లో ప్రథమస్థానం పొందిన ఆవు

మలికిపురం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా కేశనపల్లిలో రాష్ట్రస్థాయి ఒంగోలు, పుంగనూరు, గిరి ఆవుల అందాల పోటీలు, ఒంగోలు పాల పోటీలు అలరించాయి. రాష్ట్ర పశుసంవర్ధకశాఖ, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో అడబాల లక్ష్మీనారాయణ (నాని) నిర్వహించిన ఈ పోటీల్లో 180 వివిధ రకాలకు చెందిన ఒంగోలు, పుంగనూరు, గిరి జాతికి చెందిన ఆవులు, గిత్తలు పాల్గొన్నాయి. పాల పోటీల్లో మండపేటకు చెందిన మల్లిపూడి వెంకట్రావకు చెందిన ఒంగోలు ఆవు 16.246 కిలోల పాల దిగుబడితో ప్రథమస్థానం పొందగా అదే రైతుకు చెందిన మరో ఆవు 14.206 కిలోల పాల దిగుబడితో ద్వితీయ బహుమతి పొందింది. ఏలూరుకు రామశింగవరం సర్పంచ్ అడపా శ్రీనివాసరావుకు చెందిన ఒంగోలు ఆవు 14.766 కిలోల దిగుబడితో తృతీయ స్థానం పొందింది. ఒంగోలు ఆవుల అందాల పోటీల్లో ఏలూరు జిల్లా రామశింగవరానికి చెందిన అడపా శ్రీనివాసరావుకు చెందిన ఆవు ప్రథమ స్థానం, ముత్యాల విజయకిరణ్‌కు చెందిన ఆవు ద్వితీయ స్థానం, ముప్పాళ్ల నాగేశ్వరరావుకు చెందిన తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు సాధించాయి.

పుంగనూరు ఆవుల అందాల పోటీల్లో భీమవరానికి చెందిన బర్రెడ్డి మణికంఠసతీష్‌కు చెందిన పుంగనూరు ఆవు ప్రథమస్థానం పొందగా కోనసీమ జిల్లా మాచవరానికి చెందిన అడబాల ప్రేమ్‌కుమార్ ఆవు ద్వితీయస్థానం, మండపేటకు చెందిన వి.చక్రవర్తికి చెందిన ఆవు తృతీయ స్థానంలో నిలిచాయి. గిరి ఆవుల అందాల పోటీల్లో భీమవరానికి చెందిన బర్రెడ్డి మణికంఠసతీష్‌కు చెందిన ఆవు ప్రథమస్థానం, లక్కవరానికి చెందిన రుద్రరాజు బుజ్జిరాజు ఆవు ద్వితీయ స్థానం, లక్కవరానికి చెందిన అల్లూరి పృథ్విరాజ్‌కు చెందిన ఆవు తృతీయ స్థానాలు సాధించాయి. పుంగనూరు గిత్తల అందాల పోటీల్లో మాచవరానికి చెందిన అడబాల ప్రేమకుమార్‌కు చెందిన గిత్తకు ప్రథమస్థానం, గుమ్మిలేరుకు చెందిన రెడ్డి వీరవెంకటసత్యనారాయణ గిత్తకు ద్వితీయస్థానం, పడమటిపాలేనికి చెందిన గుండాబత్తుల మధుకు చెందిన గిత్తకు తృతీయస్థానం లభించాయి. పోటీల్లో పాల్గొన్న వివిధ రకాల ఆవులను పది విభాగాలుగా విభజించి అన్ని విభాగాల్లోను బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అడబాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సభలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాదరావు మాట్లాడుతూ పాడి పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. పోటీలను ఏర్పాటుచేసిన నానినీ అభినందించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ యెనుముల నాగు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, నర్సాపురం ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్, మాజీ ఎమ్మెల్యే ఎంఏ వేమా, ఎన్డీఏకు నాయకులు పాల్గొన్నారు. విజేతలకు రూ.6లక్షల 50వేలు విలువైన నగదు బహుమతులను అందించారు.

రోడ్డు ప్రమాదంలో సబ్ ఎడిటర్‌కు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ప్రముఖ దిన పత్రికలో సబ్ ఎడిటర్‌గా పనిచేస్తున్న జె.ప్రభాకరావు తీవ్రంగా గాయపడ్డారు. ప్రకాష్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. రాజమహేంద్రవరం లాలాచెరువుకు చెందిన ప్రభాకర్‌రావు ఒక ప్రముఖ దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రాజమహేంద్రవరం ఎస్వీజీ మార్కెట్‌కు బైక్‌పై వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గంమధ్యలో తిలక్‌రోడ్డు వద్దకు వచ్చేసరికి ఒక స్కూటీపై యువకుడు అతివేగంగా వచ్చి ఢీకొన్నాడు. ఈ సంఘటనలో ప్రభాకర్‌రావు తలకు తీవ్రగాయమైంది. వెంటనే స్థానికులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్రగాయం కావడంతో ప్రభాకరరావు కోమలో ఉన్నారు. ఆసుపత్రి వైద్యులు వైద్యసేవలు అందిస్తున్నారు. ఈమేరకు ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



ప్రమాదంలో మరణించిన సూర్యనారాయణ

పిఠాపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాతబస్టాండు సెంటర్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మరణించాడు. పట్టణంలోని కత్తులగూడెంకు చెందిన బాదం సూర్యనారాయణ(63) కొన్నేళ్లుగా పాతబస్టాండు వద్ద గల హెచ్‌పీ బంకులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం బంకు నుంచి ఇంటికి వెళ్లేందుకు సైకిల్‌పై బయటకు రాగా తుని నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో సూర్యనారాయణ అక్కడిక్కడే మరణించాడు. అతడికి భార్య, కుమారుడు లింగమూర్తి ఉన్నారు. మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భక్తులతో గౌరవంగా మెలగాలి

ప్రధానాలయాల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్‌లో దేవదాయ కమిషనర్

అన్నవరం జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సుదూర ప్రాంతాల నుంచి ఆలయాలకు విచ్చేసే భక్తుల పట్ల సిబ్బంది గౌరవంగా మెలగడంతో పాటుగా వారికి కావలసిన సమాచారాన్ని అందించాలని దేవదాయ కమిషనర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం ప్రధానాలయాల సిబ్బందితో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడగా అన్నవరం ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి భక్తుడు నుంచి ఫోన్ల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని దీనిని సీఎంవో కార్యాలయం మోనటరింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుందన్నారు. దర్శనం నుంచి సత్రంగదులు, అన్నదానంతో పాటుగా ప్రతీ విభాగం నుంచి భక్తుల నుంచి వచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఆయా సిబ్బందిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రతి చోట ఫిర్యాదుల బుక్‌లు, ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్లు ఉంచాలని సీఎంవో కార్యాలయం నుంచి సదరు భక్తుడికి ఫోన్‌కాల్ వెళ్తుందని ప్రతీ సమస్యను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తదనుగుణంగా చర్యలుంటాయని తెలిపారు. ప్రసాదం నాణ్యత పెంపు, అన్నదానంలో రుచికరమైన భోజనం అందించడంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించకూడదని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో సహాయకమిషనర్ సీహెచ్. రామ్మోహనరావు, ఏఈవోలు కృష్ణారావు, ఎల్.శ్రీనివాస్, పాలంకి జగ్గారావు, కొండలరావు, ఇంజనీరింగ్ అధికారులు, సూపరెంటెండెంట్‌లు తదితరులున్నారు.

స్వామి,అమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలు

అన్నవరం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లకు, క్షేత్రపాలకులు సీతారాములు, వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లకు విశాఖపట్నానికి చెందిన శ్రీరామ్‌తేజ్ దంపతులు నూతన పట్టువస్త్రాలను ఆలయ ఈవో వీర్ల సుబ్బారావుకు అందజేశారు. ప్రధానార్చకుడు కోట సుబ్రహ్మణ్యం, అర్చకుడు ఇంద్రగంటి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



అన్నవరం ఆలయంలో పట్టు వస్త్రాలను ఈవోకు అందజేస్తున్న దాత



మోగిన శంఖం


కదంతొక్కిన హైందవ సోదరులు.. కాషాయమయమైన కేసరపల్లి

భారతీయ సంస్కృతి, సంప్రదాయం, సనాతన ధర్మం, ఆధ్యాత్మికతను భవిష్యత్ తరాలకు చాటిచెప్పే ఉద్దేశంతో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని గన్నవరం మండలం కేసరపల్లిలో ఆదివారం హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి హిందువులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. దేశవ్యాప్తంగా కీర్తి గడించిన ఎందరో హైందవ నేతలు తమ ప్రసంగాల్లో హిందూధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి హైందవ సోదరులు ర్యాలీలుగా తరలివచ్చారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి



సభా ప్రాంగణానికి వెళ్తున్న హిందువులు





సభలో ప్రసంగిస్తున్న గణపతి సచ్చిదానంద స్వామి, గోవింద్ దేవ్ గిరిజి మహరాజ్, స్వామి కమలానంద, స్వామి వరదానంద



హిందూ సోదరులతో కిక్కిరిసిన కేసరపల్లిలోని సభా ప్రాంగణం

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ'

కార్పొరేషన్(కాకినాడ), జనవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్టు కాకినాడ కమిషనర్ భావన తెలిపారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఉదయం 9.30గంటల నుంచి డయల్ యువర్ కమిషనర్, 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఉంటుందన్నారు.

అనాథ పిల్లలకు చేయూతనందించాలి

జిల్లా మూడవ అదనపు జడ్జి కమలాదేవి

సర్పవరం జంక్షన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అనాథ పిల్లల అవసరాలను గుర్తించి వారి ఉజ్వల భవిష్యత్తుకు చేయూత అందించాలని జిల్లా మూడవ అదనపు జడ్జి కమలాదేవి కోరారు. ఆదివారం కాకినాడ రూరల్ వాకలపూడి రామకృష్ణారావుపేటలో జీవన స్ఫూర్తి చిల్డ్రన్ హోమ్‌ను కమలాదేవి ఆధ్వర్యంలో న్యాయమూర్తుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథ పిల్లలను ఆదుకోవాలనే ఉద్దేశంతో 16 మంది న్యాయమూర్తులతో కలసి సందర్శించడం జరిగిందన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి పండుగ, వివాహాది, పుట్టినరోజు వేడుకలను అనాథ పిల్లలకు ఉపయోగపడేవిధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నూతన సంవత్సరంలో తల్లిదండ్రులు లేని అనాథ పిల్లల అవసరాలను గుర్తించి, వారికి సహాయ పడటం ద్వారా సంతృప్తిని


చిన్నారులకు పండ్లు, కేకులు అందిస్తున్న జడ్జి

చ్చిందన్నారు. జిల్లాకు చెందిన 16మంది న్యాయమూర్తులు చిల్డ్రన్ హోమ్‌ని సందర్శించి, వారి యోగక్షేమాలు అడిగి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. చిల్డ్రన్స్ హోమ్ ప్రతినిధి సత్యవేణి ఉన్నారు.

'30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి'


కార్యక్రమంలో మాట్లాడుతున్న సాయి శ్రీనివాస్

కాకినాడ రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు లంకలపల్లి సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాకినాడ ఎస్టీయూ భవన్‌లో కాకినాడ జిల్లా ఎస్టీయూ 78వ వార్షిక కౌన్సిల్ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షుడు మోర్త శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7నెలలు గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలోని 11లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపడం లేదన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ ఈహెచ్‌ఎస్ కార్డులు పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఆర్థిక కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అదనపు సాధారణ కార్యదర్శి పీవీఎస్ఎన్ రాజు, తూర్పు గోదావరిజిల్లా అధ్యక్షులు డానియల్ బాబు, రాజు, అర్జున్‌కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

పిఠాపురంలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

పిఠాపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానం వద్ద ఆదివారం సాయంత్రం ముగ్గుల పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ధనుర్మాస మాసోత్సవాలను పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో మహిళలు రంగవల్లులు వేశారు. పోటీల్లో జి.దుర్గాభవానీకి ప్రథమస్థానం లభించగా, పి.జయశ్రీ, భాగ్యలక్ష్మిలకు ద్వితీయ, తృతీయ బహుమతులు లభించగా, మరో ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు ప్రకటించారు. పాల్గొన్న మహిళలు అందరికి ప్రోత్సాహక పురస్కారాలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా చల్లా లక్ష్మీ, డాక్టర్ శ్రీలత, కుసుమించి సత్య, కప్పల భాగ్యలక్ష్మి, చక్కా గోదా ప్రీతి, ప్రియాంక వ్యవహరించారు. ఆలయ అర్చకుడు పి.విజయజనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ఆలయ సేవా సమితి ప్రతినిధులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.




మహిళలు వేసిన రంగ వల్లులు

హైందవ శంఖారావానికి తరలిన హిందువులు




కాకినాడ సిటీ: బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, గొల్లప్రోలు మండలం నుంచి వెళ్తున్న ప్రజలు

కాకినాడ సిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విజయవాడ సమీపంలో జరిగిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు కాకినాడ జిల్లా పెదపూడి మండలం నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు పయనమయ్యారు. గొల్లల మామిడాడ నుంచి బయలుదేరిన 25 బస్సులను ఆదివారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పెదపూడి మండలం కూటమి నాయకులు పాల్గొన్నారు.

పిఠాపురం: విజయవాడలో ఆదివారం నిర్వహించిన హైందవ శంఖారావానికి పిఠాపురం నియోజకవర్గం నుంచి హిందువులు, వివిధ హిందూ సంఘాల నేతలు భారీగా తరలివెళ్లారు. సుమారు 30 బస్సులు, 20 కార్లల్లో బయలుదేరి వెళ్లారు. శంఖారావం కన్వీనర్ డి.వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ పి.సత్యరామచంద్రరావు, కొండేపూడి శంకరరావు, సంఘాల నేతలు మణికుమార్, ఆగంటి ప్రభాకర్ ఉన్నారు.

గొల్లప్రోలు రూరల్: హైందవ శంఖారావానికి గొల్లప్రోలు పట్టణంతో పాటు మండలంలోని చేబ్రోలు, దుర్గాడ, ఏకేమల్లవరం, ఏపీమల్లవరం, ఏ.విజయనగరం తదితర గ్రామాలు నుంచి భారీగా హిందువులు, వివిధ సంఘాల సభ్యులు తరలివెళ్లారు. వారు తరలివెళ్లేందుకు 6 బస్సులు, 5 కార్లును సాయిప్రియ సేవాసమితి అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్ ఏర్పాటు చేయడంతో వీరికి అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజన వసతి సౌకర్యాలు కల్పించారు. చేబ్రోలు శివారు సత్తెమ్మ తల్లి గుడి వద్ద ఈ వాహనాలను జ్యోతుల శ్రీనివాస్ ప్రారంభించారు.

సామర్లకోట: విజయవాడలో హైందవ శంఖారావం బహిరంగ సభకు సామర్లకోట నుంచి 4 బస్సుల్లో సుమారు 225మంది తరలివెళ్లారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు


పిఠాపురంలో కలిసిన పదో తరగతి పూర్వ విద్యార్థులు

పిఠాపురంలో...

పిఠాపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏకేవీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1978-79 మధ్య పదో తరగతి చదివిన విద్యార్థులందరూ కలిసి రూ.2లక్షలతో పాఠశాలలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు అనువుగా స్టేజీని నిర్మించారు. ఈ స్టేజీ ప్రారంభోత్సవం సందర్భంగా ఆ పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన నాటి ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి మాస్టారు చేతుల మీదుగా స్టేజీని ప్రారంభించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సరదాగా గడిపి నాటి సంగతులను గుర్తుకు తెచ్చుకున్నారు. కార్యక్రమంలో నాటి విద్యార్థి సంఘ నేత కామరాజు, సూరారెడ్డి, యాతం గంగారావు, చిక్కాల బచ్చల సంజీవ్, బాదం శ్రీను, డాక్టర్ రవి, చిట్టిబాబు, చందనాల శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం నాడు చదువు చెప్పిన గురువులను సత్కరించారు.

కొత్తపల్లిలో...

కొత్తపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఉప్పాడ కొత్తపల్లి జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో 19 68-69లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఉన్నత పాఠశాలలో కలుసుకుని భోజనాలు చేశారు. ఇక నుంచి యేటా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని వారు తీర్మానించారు.


కొత్తపల్లిలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

జేఎన్టీయూకేలో...

జేఎన్టీయూకే, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వర్సిటీ ప్రాంగణంలో ఆదివారం ఇంజనీరింగ్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కాకినాడ (ఎకోశాక్) పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ ముఖ్యఅతిథిగాను రెక్టార్ కేవీ రమణ, రిజిస్ట్రార్ రవీంద్రనాథ్ గౌరవఅతిథులుగా పాల్గొనగా ప్రిన్సిపాల్, అలూమ్ని రిలేషన్స్ సెల్ ప్రత్యేకాధికారి ఎన్.మోహన్‌రావు అధ్యక్షత వహించారు. క్రీడాపోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేసి ఎకోశాక్- 2025 కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎకోశాక్ హైదరాబాద్ చాప్టర్ సహకారంతో యూనివర్సిటీ పరిపాలనాభవనం వద్ద ఏర్పాటు చేసిన సరస్వతిదేవి విగ్రహాన్ని వీసీ ఆవిష్కరించారు. డైరెక్టర్లు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.


జేఎన్టీయూకేలో సర్వస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన వీసీ

విజయవాడ తరలివెళ్లిన ఆర్యవైశ్యులు


పిఠాపురం నియోజకవర్గం నుంచి తరలివెళ్తున్న ఆర్యవైశ్యులు

గొల్లప్రోలు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా డూండి రాకేష్, ఇతర డైరెక్టర్లు విజయవాడలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారోత్సవానికి పిఠాపురం నియోజకవర్గం నుంచి ఆర్యవైశ్యులు భారీగా తరలివెళ్లారు. పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలతో పాటు పరిసర గ్రామాలకు చెందిన ఆర్యవైశ్య ప్రతినిధులు, టీడీపీ ఆర్యవైశ్య విభాగం నాయకులు బస్సుల్లో వెళ్లారు.

ఉచిత వైద్య శిబిరం

సామర్లకోట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): క్రమం తప్పకుండా ప్రతీ ఒక్కరూ వ్యాయామం చేస్తే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడం సాధ్యపడుతుందని డాక్టర్ మహేన్నత్ పేర్కొన్నారు. సామర్లకోట ప్రభుత్వ కళాశాల మైదానంలో ఆదివారం ఉచిత బీపీ, షుగర్, నేత్ర వైద్యపరీక్షల శిబిరాన్ని వాకర్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ సైఫుల్లా, విప్పర్తి కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ మహేన్నత్, డాక్టర్ ఎస్. మాధురి సుమారు 200మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అసోసియేషన్ ప్రతినిధులు నక్కా శ్రీనివాసు, గుండు శంకర్రావు, గోలి సత్తిరాజు, జాన్ కెన్నడీ, లింగం శివప్రసాద్, ఎండీవీ ప్రసాద్, పోలిపల్లి బాబీ, థామస్ గాబ్రియేల్, వసంతుల ప్రసాద్, పాలిక చంటిబాబు ఉన్నారు.

ఎమ్మెల్యే రాజప్ప పరామర్శ

సామర్లకోట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ సీ.రామచంద్రయ్యను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదివారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రామచంద్రయ్య కుమారుడు విష్ణుస్వరూప్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో హైదరాబాద్‌లో ఉన్న రామచంద్రయ్య ఇంటికి నేరుగా వెళ్లిన రాజప్ప మృతికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. విష్ణుస్వరూప్ చిత్రపటం ముందు పూలుఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.


రామచంద్రయ్యను పరామర్శించిన రాజప్ప

ఆదివాసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

సంఘం జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

కాకినాడ సిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఆదివాసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా బహుజన భావజాలం గల తమ సంఘం కృషి చేస్తోందని అఖిలభారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు అన్నారు. జగన్నాథపురంలోని ఎంకే మావుళ్లయ్య కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం అఖిలభారత ఆదివాసీ ఉద్యోగుల సంఘం-2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటి మళ్ల సత్తిబాబు అధ్యక్షత వహించారు. అతిథులుగా విచ్చేసిన సంఘం జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జాతీయ కోశాధికారి రాచగిరి మధుసూదనరావు నూతన సంవత్సరం డైరీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ తమ సంఘానికి మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలు వేశారని, గ్రామస్థాయిలో కమిటీలు వేసి బలోపేతం చేస్తామని అన్నారు. బహుజన భావజాల సిద్ధాంతకర్త పాలపర్తి బాలాజీ, ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సాంబశివ రావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సింగం బేబిరాణి, వివిధ జిల్లాల ప్రతినిధులు దేవరకొండ సురేష్, బొడ్డు రమేష్, భోగేశ్వరరావు, యమలపల్లి రాజా పాల్గొన్నారు.


ఆదివాసీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

నేడు కాకినాడలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఈనెల 6న వికాస ఆధ్వర్యాన కాకినాడలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. హాల్‌మార్క్ గ్లోబల్ టెక్నాలజీస్ కంపెనీలో జూనియర్ అకౌంటెంట్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. బీకాం ఎంకామ్, ఎంబీఏ ఉత్తీర్ణులైన ఫ్రెషర్స్ ఎక్స్‌పీరియన్స్ గల పురుష అభ్యర్థులు అర్హులన్నారు. వివిధ కంపెనీల్లో రిలేషన్‌షిప్ మేనేజర్, ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్, టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిప్లమో, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన 35ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. నెలకు రూ.12,800 నుంచి రూ.18వేల వరకు జీతం, ఇన్సెంటివ్స్ భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. అభ్యర్థులు సోమవారం ఉదయం 9గంటలకు సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు హాజరు కావాలన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 77993 76111లో సంప్రదించాలన్నారు.

క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహం

పిఠాపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): క్రీడలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తోందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం పట్టణ శివారు నరసింగపురం రోడ్డులో నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. టీడీపీ నాయకులు, టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

నీటిపక్షుల గణాంకాలు సేకరణ

తాళ్లరేవు, జనవరి5(ఆంధ్రజ్యోతి): వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో కోరింగ అభయారణ్యంలో అంతర్జాతీయ నీటిపక్షుల గణాంక దినోత్సవం సందర్భంగా పక్షులు గణాంకాల సేకరణపై సీనియర్ సైంటిస్ట్ ఎస్.శివకుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆదివారం 12బృందాలుగా మడ అడవుల్లో నీటిపక్షుల గణాంకాల సేకరణ చేశారు. ఐబీసీఎన్ కోఆర్డినేటర్ శ్రీరామరెడ్డి, రేంజర్ ఆఫీసర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు: సీఐ


ఎఫ్‌కేపాలెం సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

పిఠాపురం రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కోడిపందాలు, గుండాట నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పిఠాపురం సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఎఫ్‌కేపాలెం సెంటర్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు. జూదాల జోలికి వెళ్లవద్దని చెప్పారు. కోడిపందాలు, గుండాట, పేకాట ఆడటం చట్టరీత్యా నేరమని, ఇవి ఆడినా పాల్గొన్నా కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామన్నారు. సమావేశంలో రూరల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతి క్రీడా పోటీలు

తాళ్లరేవు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పాతకోరింగ గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకుని కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు సంప్రదాయ సంక్రాంతి క్రీడలను ప్రోత్సహించేందుకు వాలీబాల్ పోటీలను కోరింగ ఎస్ఐ పి.సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఎవరూ జూదం క్రీడలు ఆడవద్దని, సంప్రదాయ క్రీడలను మాత్రమే ఆడాలన్నారు. కార్యక్రమంలో పలువురు వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

కాకినాడ క్రైం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల్లో భాగంగా కాకినాడ టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. రామారావుపేటలోని ఎస్ఎన్ బ్యాడ్మింటన్ కోర్టులో నిర్వహించిన పోటీల్లో 12జట్లు తలపడ్డాయి. మొదటిస్థానంలో జవహర్, శశి, ద్వితీయస్థానంలో అశోక్, రాజేష్, తృతీయస్థానంలో శ్రీనివాస్, విజయ్ నిలిచారు. విజేతలకు టూటౌన్ సీఐ మజ్జి అప్పలనాయుడు బహుమతి ప్రదానం చేశారు. సంక్రాంతి పురస్కరించుకుని యువత సంప్రదాయ క్రీడలను మాత్రమే ఆడాలన్నారు. కార్యక్రమంలో కోచ్ రవి, టూటౌన్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సర్వీసెస్ క్యాలెండర్ ఆవిష్కరణ



కాకినాడ సిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను జేసీ రాహుల్‌మీనా ఆవిష్కరించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఉద్యోగులందరూ చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథరావు, కార్యదర్శి రామ్మోహనరావు, అసోసియేట్ అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

తాచుపాము హల్‌చల్

సామర్లకోట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట కొత్తూరు కొత్త లేఅవుట్ రోడ్డులో కోటేశ్వరరావుకు చెందిన ఇంటి ఆవరణలో ఆదివారం 5అడుగుల గోధుమ తాచుపాము హల్‌చల్ చేసింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్నేక్ క్యాచర్ బూరయ్య వచ్చి తాచును పట్టుకుని సంచిలో బంధించాడు. అనంతరం ఏడీబీ రోడ్డులో పొలాల మధ్య విడిచిపెట్టాడు.

శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిని సందర్శించిన జనసేన బృందం

సర్పవరం జంక్షన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచన మేరకు ఆదివారం కాకినాడ రూరల్ పెనుమర్తిలో గల శ్రీకిరణ్‌కంటి ఆసుపత్రిని శాసనమండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చంద్రశేఖర్‌తో సమావేశమయ్యారు. ఈసందర్భంగా సంకురాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి, శ్రీశారదా విద్యాలయం, పలు సామాజిక సేవాకార్యక్రమాలను డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు. ఆపరేషన్ థియేటర్ అత్యున్నత సాంకేతికతతో ఆధునీకరించామని, ఈఆపరేషన్ థియేటర్‌ను పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ విషయాన్ని పవన్ దృష్టికి తీసుకువెళ్తామని ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ హామీ ఇచ్చారు. ఇటీవల మంగళగిరిలో డిప్యూటీ సీఎంను డాక్టర్ చంద్రశేఖర్ కలుసుకుని సంకురాత్రి ఫౌండేషన్ ద్వారా అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ సేవా కార్యక్రమాలపై పవన్‌కు వివరించడంతో పవన్ సూచన మేరకు ఆసుపత్రిని సందర్శించానని తెలిపారు.

ఎమ్మెల్యే నానాజీ పరామర్శ

సర్పవరం జంక్షన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మాతృ వియోగంతో బాధపడుతున్న వ్యాపారవేత్త ముత్యాల సతీష్‌ని ఆదివారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పరామర్శించారు. రమణయ్యపేటలో సతీష్ నివాసానికి వెళ్లి తల్లి ముత్యాల సూర్యావతి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రభుత్వ గెజిటెడ్ అధ్యాపకుల సంఘ అధ్యక్షుడిగా పసుపులేటి

కాకినాడ రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రభుత్వ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా పీఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ పసుపులేటి హరిరామ్ ప్రసాద్ ఎన్నికయ్యారు. పీఆర్ కళాశాలలో ఆదివారం జరిగిన అధ్యాపకుల సంఘ ఎన్నికల్లో సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి కె.వెంకట్రావు తెలిపారు. సంఘ ఉపాధ్యక్షుడిగా కృష్ణప్రసాద్, కార్యదర్శిగా బి.చక్రవర్తి, కోశాధికారిగా వసంతలక్ష్మి ఎంపికయ్యారన్నారు. నూతన కార్యవర్గాన్ని జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు అభినందించారు. అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హరిరామ్ ప్రసాద్ అన్నారు.

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీ ప్రభుత్వం

కాకినాడ సిటీ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం క్రమక్రమంగా నిర్వీర్యం చేస్తోందని, పొమ్మనలేక పొగబెట్టిన చందంగా ఈ పథకం నిధుల్లో కోత విధించి, కూలీలకు ఉపాధి లేకుండా దూరం చేస్తున్నారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ధ్వజమెత్తారు. కాకినాడ పీఆర్ భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు అప్పలరాజు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా విల్సన్ మాట్లాడుతూ ప్రధాని మోదీకి కోపం వచ్చినప్పుడల్లా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేస్తామని అంటున్నారన్నారు. ఎట్టిపరిస్థితుల్లో ఈపథకం రద్దు అవ్వకుండా పోరాటం చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటిపాక మధు, సీపీఐ కార్యదర్శి కె.బోడకొండ, సంఘ నాయకులు ఎన్.శ్రీనివాసరావు, పి.సత్యనారాయణ, ఎంఎస్ అర్జునరావు, అమ్మోరమ్మ, శ్యామల, లక్ష్మీ పాల్గొన్నారు.

వరి పొలాలు చెంతనే చేపల చెరువు


పి.రాయవరంలో పొలాలు చెంతనే చేపల చెరువులను పరిశీలిస్తున్న ఎన్‌పీఎం నిర్వాహకులు, రైతులు

పిఠాపురం రూరల్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పి.రాయవరంలో వరి పొలాలు చెంతనే చేపల చెరువు ఉన్న ఫిష్ప్యాడీ మోడల్‌ను రాష్ట్రంలోని ఎన్‌పీఎం నిర్వాహకులు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు ఆదివారం సందర్శించారు. ప్రధాన పంటగా వరి, దాని చెంతనే చేపల పెంపకం, వాటి చుట్టూ పండ్లు, కాయగూరలు, ఆకుకూరలు సుమారు 60రకాలు సాగు చేస్తున్న విధానం గురించి రైతు కరుపురెడ్డి కృష్ణ వివరించారు. ఎన్‌పీఎం నిర్వాహకులకు జరుగుతున్న రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈక్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రైతు సాధికారిక సంస్థ కన్సల్టెంట్ జానకి, బుజ్జిబాబు, జిల్లా అడిషనల్ డీపీఎం సత్యనారాయణ, ఎంటీలు గణేష్, శివచక్రం, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

చొల్లంగిలో దివ్యాంగులకు బహుమతులు

తాళ్లరేవు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా చొల్లంగి లైవింగ్ హేండ్స్ డిజబుల్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అనాథ ఆశ్రమం వ్యవస్థాపకుడు బొడ్డు సత్యానందం ఆదివారం బహుమతులు అందించారు. లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పలువురు దివ్యాంగులు నివాళులర్పించారు. ఈసందర్భంగా సత్యానందం మాట్లాడుతూ దివ్యాంగులు వివక్షతకు గురికాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సహకరిస్తే నైపుణ్యం చాటుకునేందుకు వికలత్వం అడ్డుకాదని ప్రతీ దివ్యాంగుడు స్వశక్తితో ముందుకు సాగే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు, ఆశ్రమం కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీప్రజ్ఞలో ట్రై ఇట్ పరీక్ష

జగ్గంపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): శ్రీప్రజ్ఞ విద్యా సంస్థల ప్రాంగణంలో ఆదివారం ట్రై ఇట్ పరీక్ష నిర్వహించారు. మూడు నుంచి పదో తరగతి వరకు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ విజేతకు రూ.10వేలు, ద్వితీయ విజేతకు రూ.5వేలు అందజేస్తామని చైర్మన్ బండారు నాగబాబు తెలిపారు. ప్రిన్సిపాల్ అభి, హెచ్ఎం సోఫియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక




తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ లక్ష్మణరావులకు అమ్మవారి చిత్రపటాలు అందజేస్తున్న ఆలయ అధికారులు

గండిపోశమ్మను దర్శించుకున్న అధికారులు

దేవీపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొందూరులో వేంచేసియున్న మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారిని ఆదివారం తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాలు, ప్రసాదం అందజేశారు. గండిపోశమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మైదాన ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వేకువజామునే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు జరిపి మొక్కులు తీర్చుకున్నారు. టిక్కెట్లు, ఇతర విక్రయాల ద్వారా రూ.3,725 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

'మురుమూరును 41.15 కాంటూరులో చేర్చాలి'

ఎటపాక, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పోలవరం ముంపులోని మురుమూరు గ్రామాన్ని 41.15 కాంటూరు జాబితాలో చేర్చి, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహారం చెల్లించాలని సర్పంచ్ నాగమణి, పీసా కార్యదర్శి ఆసుప్రసాద్ కోరారు. ఆదివారం గ్రామస్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. భద్రాచలం వద్ద గోదావరి వరద 43 అడుగులు నమోదైతే మురుమూరును వరద చుట్టుముట్టి గ్రామంలో చేరుతుందన్నారు. వరద 50 అడుగులు దాటితే ఊర్లోని సగం ఇళ్లు ముంపు బారిన పడతాయన్నారు. 2022లో వరదకు గ్రామంలో ఇళ్లు పూర్తిగా ముంపునకు గురయ్యాయన్నారు. గతంలో ఇళ్ల నిర్మాణానికి సర్వే నిర్వహించారని, ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని, భూములకు కూడా నష్టపరిహారం చెల్లించలేదన్నారు. గ్రామాన్ని గతంలో చివరి కాంటూరు జాబితాలో చేర్చారని, ముంపు కారణంగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. కాక అర్జున్, గ్రామస్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ నాగమణి

పర్యాటకంలో అధికారుల ద్వంద్వ వైఖరి

నష్టాల నుంచి ఆదుకోవాలని బోట్ల యజమానుల విజ్ఞప్తి

దేవీపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఒక బోటు యాజమాన్యం తప్పు చేస్తే దానిని అన్ని బోట్లకు అపాదించి అధికారులు చర్యలు తీసుకోవడం అన్యాయమని బోట్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పోశమ్మగండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బోట్ల యజమానులు మాట్లాడుతూ గోదావరి గ్రాండ్ బోటుపై ఐదారు ఫిర్యాదులు ప్రభుత్వానికి వెళ్లినా చర్యలు చేపట్టడం లేదని, నాయకుల పేరు చెప్పి తప్పించుకోవడం వారికి పరిపాటిగా మారిందన్నారు. 82 టిక్కెట్లు కెపాసిటీతో ఒక బోటు పేరంటాలపల్లి వెళ్తే అక్కడ కొంతమందిని అదనంగా ఎక్కించుకుని వచ్చే క్రమంలో అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం... మిగతా వారి విషయంలో ఎందుకంత కఠినంగా వ్యవహరిస్తున్నారో అంతు చిక్కట్లేటదని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాను రోజున పేరంటాలపల్లిలో ఉండిపోయిన పర్యాటకులను తీసుకురావడానికి వెళ్లిన బోటుకు రూ.4వేలు జరిమానాతో పాటు అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. అందరికీ సమన్యాయం జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఒకప్పుడు 35 బోట్లు ఉన్న టూరిజంలో ప్రస్తుతం 15 బోట్లు నడపడం కత్తిమీద సాములా మారిందన్నారు. నష్టాల నుంచి ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వ పెద్దల పేరు చెప్పి కొందరు చలామణి అవుతూ పర్యాటకంపై పెత్తనం సాగిస్తున్నారని వాపోయారు. బోట్ల యజమానులు అజయ్‌చౌదరి, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, రమేష్, శేషు, అహ్మద్ అలీ, రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బోట్ల యజమానులు

అటవీ శాఖ విశ్రాంతి భవనం ప్రారంభం

మోతుగూడెం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): లక్కవరం రేంజ్ పరిధిలోని మోతుగూడెంలో నూతనంగా ప్రారంభించిన అటవీ శాఖ విశ్రాంతి భవనాన్ని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చరణ్ చౌదరి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన పొల్లూరు జలపాతం వద్దకు వెళ్లి పర్యాటకపరంగా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని లక్కవరం రేంజర్ నానాజీని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి దెబ్బగూడెం అటవీ నేచురల్‌ను సందర్శించారు. చీఫ్ కన్జర్వేటర్ బీఎస్ఎన్ మూర్తి, డీఎఫ్‌వో బబిత, లక్కవరం రేంజర్ నానాజీ, డీఆర్వో భానుప్రకాష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాములమ్మ, సిబ్బంది రాందాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చరణ్ చౌదరి

నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ఉద్యోగినుల సత్తా

కూనవరం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో కూనవరం మండలానికి చెందిన మహిళా ఉద్యోగులు రాణించి పతకాలు సాధించారు. ఉపాధ్యాయురాలు పాయల భవానీ రన్నింగ్ 400 మీటర్లు 40 సంవత్సరాల విభాగంలో కాంస్య పతకం, సరయం సునీత ట్రిపుల్ జంప్ 35 సంవత్సరాల విభాగంలో కాంస్య పతకం సాధించారు. వీరిని సహచర ఉపాధ్యాయులు అభినందించారు.



రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన భవానీ, సునీత



పాపికొండలుకు ఎనిమిది బోట్లు

దేవీపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పాపికొండలు అందాలను తిలకించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఎనిమిది బోట్లలో 385 మంది పర్యాటకులు వెళ్లారు. పోశమ్మగండి వద్ద ఉన్న బోటు పాయింటు నుంచి గోదావరి పరివాహక ప్రాంతాలైన దేవీపట్నం, పూడిపల్లి, మంటూరు, కొండమొదలు మీదుగా పేరంటాలపల్లి వెళ్లారు. సుమారు రెండు గంటల పాటు అక్కడ సందడి చేసి అనంతరం వెనుదిరిగారు. ముందుగా మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

'ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం'

దేవీపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాత్రమే నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తుందని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కారం రామన్నదొర అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ సమస్యలను అధికారులకు అర్జీల ద్వారా తెలియజేశామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ద్వారా కేంద్రానికి నివేదికలు ఇచ్చామన్నారు. పోలవరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, భూ కుంభకోణం గురించి త్వరలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు నివేదిక రూపంలో ఇస్తామన్నారు. బీజేపీ నాయకులు కె.సాయి రామ్‌రెడ్డి, ఎస్.గణపతిరెడ్డి, ఎస్.భానుశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు



ప్రత్తిపాడులో బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రావు, నాయకులు



ఏలేశ్వరం నుంచి విజయవాడ బయల్దేరిన హైందవ సైనికులు



గండేపల్లి మండలం మురారిలో హైందవ శంఖారావం సభకు వెళ్లే బస్సులకు జెండా ఊపుతున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

శంఖారావానికి తరలిన హైందవ సైన్యం

ప్రత్తిపాడు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం సభకు హైందవ సైనికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండలంలోని రాచపల్లి అడ్డు రోడ్డు సమీపంలో గల అయ్యప్ప పడి పూజ మైదానం వద్దకు బీజేపీ, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, హైందవ సంఘాల కార్యకర్తలు చేరుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 12 బస్సులను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు, రౌతులపూడి మండల శాఖల అధ్యక్షుడు ఊటా వీరబాబు, లవుడు శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కించు జోగిరావు, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు చిట్ర పాపారావు, జాగృత్ కమిటీ సభ్యురాలు ఈర్ల దేవి, నాయకులు ఇనుముల రాజా, నానిపల్లి శ్రీనివాస్, కె.నాగేంద్ర, ప్రకాష్, కోళ్ల రమేష్, మలయ్య, సూర్యనారాయణ పాల్గొన్నారు. కార్యకర్తలకు ఉమ్మిడి వెంకట్రావు అల్పాహారం, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.

గండేపల్లి (ఆంధ్రజ్యోతి): విజయవాడలో జరిగిన హైందవ శంఖారావానికి గండేపల్లి మండలం నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు. మురారి గ్రామం నుంచి బస్సు యాత్రను జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు పోతుల మోహనరావు, యువ నాయకుడు జాస్తి వసంత్, వ్యాపారవేత్త కె.నాగేంద్ర చౌదరి గ్రామ శాఖ అధ్యక్షుడు సుంకవిల్లి రాజు, గద్దే అబ్బన్న, క్లస్టర్ ఇన్‌చార్జి బొల్లంరెడ్డి రామకృష్ణ, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం (ఆంధ్రజ్యోతి): హైందవ శంఖారావం సభకు సిరిపురం, జె.అన్నవరం, లింగంపర్తి గ్రామాల నుంచి వాహనాల్లో తరలివెళ్లారు. కొల్లా శ్రీనివాస్, ఏనుగు సుబ్రహ్మణ్యం, బొరుసు శ్రీనివాస్, తోట వీరమహేశ్వరరావు, పల్లా సుధాకర్, కూరాకుల రాజా, కె.లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు.

తొండంగి (ఆంధ్రజ్యోతి): హైందవ శంఖారావానికి మండలంలోని పెరుమాళ్ళపురం, ఏవీ నగరం, తొండంగి ప్రాంతాల నుంచి బస్సులు, ఇతర వాహనాల్లో కార్యకర్తలు జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) కార్యకర్తలు కె.రమణ, కె.శ్రీనుబాబు, బాబ్జీ నేతృత్వంలో మండలం నుంచి భారీగా తరలి వెళ్లారు.

రాజవొమ్మంగి (ఆంధ్రజ్యోతి): హైందవ శంఖారావం సభకు మండలం నుంచి ఆర్ఎస్ఎస్, విశ్వహిందూపరిషత్, వనవాసీ కల్యాణం, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 13 బస్సుల్లో 650 మంది విజయవాడ తరలివెళ్లారు.



తొండంగిలో జై శ్రీరామ్ నినాదాలు చేస్తున్న హిందూ కార్యకర్తలు



ఏజెన్సీలోని రాజవొమ్మంగి మండలం నుంచి...

ఆర్యవైశ్య అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా

కొండబాబు ప్రమాణస్వీకారం

జగ్గంపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్యవైశ్య అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా జగ్గంపేటకు చెందిన టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆదివారం ప్రమాణం చేశారు. ఆదివారం సాయంత్రం ఆయన స్థానికంగా పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద నుంచి ఆర్యవైశ్య ప్రముఖులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులతో కలిసి విజయవాడ వెళ్లారు. దారా శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు చిత్రపు బాబు, బొండ వీరసత్య, కొత్త శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న కొండబాబు



టేకు రథంపై విహరిస్తున్న స్వామి, అమ్మవార్లు... పాల్గొన్న ఈవో కుటుంబ సభ్యులు

సత్యదేవునికి ఘనంగా రథోత్సవం

అన్నవరం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సత్యదేవునికి వారాంతపు ఆర్జిత సేవ అయిన రథోత్సవం ఆదివారం వేడుకగా జరిగింది. ఉదయం 11 గంటలకు స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం ముగించి తూర్పు రాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చారు. చిన్న టేకు రథంపై స్వామి, అమ్మవార్లను ఆశీనులు గావించి పండితుల ప్రత్యేక పూజల అనంతరం భక్తుల గోవిందనామస్మరణ, పండితుల వేదమంత్రోచ్చారణ నడుమ మూడుస్లారు ప్రదక్షణ గావించారు. కార్యక్రమంలో ఈవో వీర్ల సుబ్బారావు కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు.

'పేద కుటుంబాలకు అండగా ఉంటాం'

శంఖవరం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పేద, బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉంటామని ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. వేళంగి, పెదమల్లాపురం గ్రామాల్లో కుటుంబ పెద్దలను కోల్పోయిన కుటుంబాలను ఆయన ఓదార్చి వారికి బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. పెదమల్లాపురం సర్పంచ్ గుండు నాగదేవి, చెంచుబాబు, వేళంగి సర్పంచ్ మేకల సుబ్బలక్ష్మి, సత్యనారాయణ, ఎంపీటీసీ దూరాజు నారాయణ, జీడెం గణేష్, లోట్ల మల్లికార్జునరావు, తోంట రాములమ్మ, బొద్దు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మురళీకృష్ణంరాజు

'సీఎం, డిప్యూటీ సీఎంలకు రుణపడి ఉంటాం'

దేవీపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్అండ్ఆర్ నిధులు మంజూరు చేయడం హర్షణీయమని దండంగి గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఆర్అండ్ఆర్ నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణిలకి రుణపడి ఉంటామని నిర్వాసితులు తెలిపారు. నేతల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

బలరామపురంలో పశువుల పాక దగ్ధం

రౌతులపూడి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): బలరామపురంలో ఆదివారం రాత్రి ఏడు గంటలకు అగ్ని ప్రమాదంలో గొల్లు నానాజీకి చెందిన పశువుల పాక దగ్ధమైంది. ఎడ్ల బండి, సైకిల్, గృహ నిర్మాణానికి సంబంధించిన టేకు కలప ఆహుతయ్యాయి. సుమారు రూ.2లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. గ్రామ శివారులోని అమ్మవారి గుడి వద్ద కొందరు ఉండగా దూరంగా మంటలు కనిపించడంతో వెళ్లి చూశారు. పశువులపాక దగ్ధమైనట్టు గుర్తించారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

గండేపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మురారికి చెందిన జె.నాగరాజు ఈ నెల 3వ తేదీ నుంచి కనిపించట్లేదు. బంధువులు ఎంత వెతికినా కనిపించకలేదు. దీనిపై అతడి బావ కె.పైడిరాజు ఫిర్యాదు మేరకు ఆదివారం గండేపల్లి పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అల్లూరి సీతారామరాజు సెంటర్లో ధర్నా చేస్తున్న కార్మికులు

జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన

ప్రత్తిపాడు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ఆదివారం ప్రత్తిపాడులో ఆందోళన నిర్వహించారు. యాజమాన్యం అర్ధంతరంగా ఫ్యాక్టరీ మూసేస్తే తాము వీధిన పడ్డామన్నారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించి అల్లూరి సీతారామరాజు సెంటర్లో మానవహారం నిర్మించారు. ఆందోళనలో సీఐటీయూ నాయకుడు రొంగల ఈశ్వరరావు, కార్మిక నాయకులు అనిశెట్టి వీరబాబు, కె.చక్రధర్, కృష్ణారావు, ఎం.శివ, అచ్యుతరామయ్య, శేషు, అన్నపూర్ణ, పాపారత్నం, భాగ్యలక్ష్మి, సత్య పాల్గొన్నారు.

బూరుగుపూడిలో టీడీపీ సభ్యత్వ నమోదు

కిర్లంపూడి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరుగుపూడిలో టీడీపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ పాటంశెట్టి రవి అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పిలుపు మేరకు గ్రామం లో ఇంటింటా తిరుగుతూ సభ్యత్వాలు నమోదు చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాటంశెట్టి మీసాల నాగేశ్వరరావు, కర్నాకుల పెద్దకాపు, బాలుకుల చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వాలు నమోదు చేయిస్తున్న రవి

మురారి దుర్గమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

గండేపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మురారి గ్రామ శివారున వెలసిన కనకదుర్గమ్మ తిరునాళ్ల సందర్భంగా ఆదివారం ఆలయానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని సహపంక్తి భోజనాలు చేశారు.



దుప్పట్లు పంపిణీ

ప్రత్తిపాడు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక పాదాలమ్మ గుడి వద్ద శరణాలయ వృద్ధులకు కాకినాడకు చెందిన కొత్తపల్లి ప్రకాష్, హైదరాబాద్‌కు చెందిన అరకోట మధుల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినట్టు ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇంజనీర్ మోహన్ తెలిపారు. డీవీఎస్ రమేష్‌రాజు, పంతం సూరిబాబు, వై.రెడ్డి నాయుడు, పంతం కృష్ణ, గోళ్ల నాగేశ్వరరావు, గొంప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'ప్లాస్టిక్‌ను తగ్గించండి... భూమిని రక్షించండి'

గండేపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌పై అనూరు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. 'ప్లాస్టిక్‌ను తగ్గించండి, భూమిని రక్షించండి' నినాదంతో గ్రామస్థులకు వస్త్రాలతో తయారు చేసిన సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ విలాస్ అనిల్ చవాన్, వైస్ ప్రిన్సిపాల్ పీవీ నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవో బి.విద్యాసాగర్, అమీష్ పాల్గొన్నారు.